# 5-వ ఆంధ్రరాష్ట్ర జమీన్ రైతు మహాసభ

## 26 తేది తునిలో దిగ్విజయముగా జరుగుట

## 10 ఎస్టేట్లనుండి ప్రతినిధులు విచ్చేయుట

> జమీందారీ విధానము రద్దుకావలెను. అంతవరకు ప్రభుత్వమే డైరెక్టుగా జమీందారీల పాలనసాగించవలెను. జమీందారీలలో నేడు జరిగే అడవులు, జిరాయితీలు మున్నగువాటి అన్యాక్రాంతములు చెల్ల నేరవు. అట్లుచేసిన జమీందార్లవద్ద పరిహారము రాబట్టుకోబడును.
>
> —[మా స్వకీయవిలేకరి] తుని జూలై 26 తేది.

"మాకొద్దు జమీందార్లపొందు - మా - ప్రాణాలపైపొంచి మానాలు హరియించె"

### పరిచయ వాక్యాలు

జమీన్ రైతుఉద్యమంలో 26 తేది చారిత్రాత్మక దినం. ఈఉద్యమం ప్రారంభించబడిన దినం మొదలు ఆగకుండా నడుస్తూనేవుంది. ఒకనాడు మనోవేగంగా పరుగెత్తినా, మరొకనాడు జాజ్వల్యమానంగా ప్రకాసించినా, ఇంకొకనాడు నివురుగప్పిన నిప్పువలె కనిపించినా, ఇవి బాహ్య దృశ్యములే. నిజమదిగాదు. ఈయుద్యమారంభం నుండి ఒక్కక్షణమాగక అంతర్వాహినిగా నిరంతం ప్రవహిస్తూనేవుంది. ఒకనాడు మీాకు లక్షలాదిప్రజలు కనిపించవచ్చు, మరోనాడు పదిమందే కంటబడవచ్చు. కాని ఆనాడు యీనాడు ఒకేవేగంలో ఉద్యమం నడిచింది, నడుస్తున్నది, నడవగలదు. దీని గమ్యస్థానం, జమీందారీ విధానంగాని, జాతీయప్రభుత్వ స్థాపనగాదు, ప్రకాశంగారి ఆధ్వర్యంగాదు. రైతుకూలీరాజ్యస్థాపనే దీనికి గమ్యస్థానం. ఆనాడే జమీందారీ విధానం నసించగద్దు. అంతవరకు ఈయుద్యమం అమరత్వమై నిలబడితీరుతుంది. కావున జాతీయోద్యమ శిశిరఋతువునందు వసంత దినాలశోభ కనుపించలేదని బెంగపడవలదని మనవి.

ఇక కథాక్రమంచెప్పెదనిక:— 26 తేది తుని కాంగ్రెసుకసత్రంలో అరుగులపైపరచిన పట్టెలు చాపలు చూచినవారికి, మామిడిమండల తోరణాలు తిలకించినవారికి నిజమైన కార్యక్రమవిలువ తెలుస్తుంది. ఉ॥ 9 గం॥ నుండి 12 గం॥ ల వరకు విషయనిర్ధారణసభ జరిగింది. భోజనానంతరం 3 గం॥నుండి జమీన్ రైతుమహాసభ ప్రారంభం.

### జమీన్ రైతు మహాసభ.

సభకు పిఠాపురం, విజయనగరం, గొల్లప్రోలు, తుని, వెంకటగిరి, చెముడు, గోడేవారిఎస్టేటు మున్నగు జమీందారీలనుండి షుమారు 500 మంది ప్రతినిధులు విచ్చేసిరి. సభాప్రారంభంలో రంగా బాలికాపాఠశాల విద్యార్థినులు, శ్రీ కొండపల్లి జగన్నాధదాసుగారలు జాతీయ గీతములు పాడిరి. ఆహ్వానసంఘాధ్యక్షులు గెడ్డం పాపారావుగారు (గుంటపల్లె) ప్రతినిధుల నాహ్వానిస్తూ, జమీన్ రైతుల కడగండ్లను జ్ఞప్తి చేస్తూ, నిర్మాణ కార్యక్రమం జరుపమని విన్నవిస్తూ ఉపన్యసించిరి.

సభాధ్యక్షులు నెల్లూరు వెంకట్రామానాయుడు అధ్యక్షోపన్యాసంలో భారతదేశ పూర్వపు ఔన్నత్యము, పూర్వపు పల్లెటూళ్లవ్యవసాయము, సాముదాయిక పద్ధతి, వృత్తివిభజనము, ఐకమత్యము, పూర్వపు పాలక పాలితుల అన్యోన్యమైత్రి, పూర్వపు రాజుల సత్య, నీతి, ధర్మముల పాలనామాత్రములు, పూర్వుల పరాశ్రయములేని జీవితము, తిండి బట్టకు విచారపడని పూర్వపు పల్లెటూళ్లు, వృత్తులలోనేగాని పెద్దచిన్న తారతమ్యము ఆర్థికవిధానములో లేని సమైక్యత. శాంతి సౌఖ్యాలు. 170 సం॥ల పరాయిపరిపాలనానంతర భారతదేశమున హిందూమహమ్మదీయ ద్వేషాలు, అగ్ర నిమ్నజాతుల దౌష్ట్యాలు, రైతు కూలీల కక్షలు, వృత్తుల సాంకర్యము, కూటికి గుడ్డకు దూరిమగుట, రైతుజమీందార్ల వైమనస్యాలు, సంస్థానాధీశ్వరుల ఆప్రజల విభేదాలు, సత్య, నీతి, ధర్మాల స్థానంలో వ్యాపారనీతుల ప్రవేశాలు, మున్నగు నేటిదుర్గతినిగూర్చి విపులముగా ఉపన్యసించిరి. ఈదుర్గతి తొలగాలంటే పల్లెటూళ్లు బాగుపడాలంటే, సామాన్య ప్రజ కూడు, గుడ్డ, యిల్లు సంపాదించుకోవాలంటే సంపూర్ణ స్వరాజ్యంలోగాని సాధ్యము కాదని నిరూపించిరి. అదీ రైతు కూలీరాజ్యస్థాపనలోగాని పల్లెటూరిసమస్యలు తీరవని సాదృశ్య పూర్వకంగా ఉపన్యసించిరి. ప్రకాశంచంటుల కమిటీ సూచనలతో ఉపయోగంలేదనిరి. ఎస్టేట్సు ల్యాండుఆక్టును ఎన్నివిధముల సవరించినా కుక్కతోక వంకర తీసినట్లే లాభంలేదనిరి. 1934 ఎస్టేట్సు ల్యాండు ఆక్టు సవరణచట్టంలో పట్టాట్రాన్సుపర్ల సవరణను గూర్చి సాదృశ్యంతీసుకొని విక్రయకాలంలో రిజిస్ట్రారఎదుటనే పట్టా ట్రాన్సుఫర్లు దాఖలుచేయ మన్నందున ఒక్కొక్క ట్రాన్సుఫరుకు 0-8-0ల ఫీజు హెచ్చిందేగాని, ప్రయోజనం లేకపోయిందని చెప్పిరి. ఇప్పటి సవరణప్రకారమైనా, వెనకటి చట్టప్రకారమైనా పట్టాట్రాన్సుఫరు జమీందారు చేయకపోతే కోర్టుకు పోవలసిందేగాని, అన్యమార్గంలేదు. అలాంటప్పుడు దివంగత బొబ్బిలి మహారాజావారి తాలూకు తెలుగు కార్యదర్శి శ్రీ సత్యనారాయణ బాహుయుండ శాలలు ముఖ్యతీర్మానములను జయమోహనమే, అది కూడా దలో చెప్పిన ప్రకారం లాభంలేక పోయిందని చెప్పిరి. కావున ఎన్నివిధాలచూచినా జమీందారీ పద్ధతి రద్దగుట, అంతవరకు కోర్టులతో పనిలేకుండా పరిపాలనయావత్తు డైరెక్టుగా ప్రభుత్వంచేతికిందకు తీసుకొని రైతు వారీ పద్ధతిప్రకారము పాలించి మిగిలిఉన్నసొమ్మును జమీందార్లకిచ్చుట జరగవలెనని చెప్పిరి. ప్రస్తుతపద్ధతితో జాతీయప్రభుత్వము, రైతులు యిరువురు బాధపడుదురు. రెండవపద్ధతితో రైతులకు నిత్యకృత్యములలో జమీందారీ విధానపుపీడన్నా నశించిపోవును. ఈరెండుపద్ధతులుతప్ప జ॥ రై॥ కోర్కెనుటకు మరొకమార్గమేలేదని చెప్పిరి. తర్వాత ఆంధ్రరాష్ట్ర జమీందారీ రైతుసంఘపు గత 3 సం॥ కార్యనివేదికను శ్రీ తెన్నేటి ప్రగడను కోటేశ్వరశర్మగారు చదువగా అంగీకరించబడెను. తర్వాత కొన్ని ముఖ్యతీర్మానములు చేయబడెను. స్థానిక సమస్యలమీాదకూడా మరికొన్ని తీర్మానములు చేయబడెను. తీర్మానములమీాద వాగినేని వెంకయ్య, అత్మూరి సుబ్బారావు, గాదె పేర్రాజు, కొండపల్లి జగన్నాధదాసు, వెలం వెంకట్రమణయ్య, సూరంపూడి శ్రీహరిరావు, గెడ్డం పాపారావు గారలును మరికొందరు రైతులును మాట్లాడిరి. సభలోకొన్ని సంఘనిబంధనల సవరణలు అంగీకరించబడెను. తర్వాతకార్యవర్గఎన్నికలు జరుపబడెను. తెన్నేటిప్రగడ వెంకటేశ్వరశర్మగారు అధ్యక్షులుగను, నెల్లూరు వెంకట్రామానాయుడు ఉపాధ్యక్షులుగను, వాగినేని వెంకయ్య, పెంటకోట శ్రీరాములునాయుడుగారలు కార్యదర్శులుగను, మరి 17 మంది కార్యసంఘ సభ్యులను ఎన్నుకొనిరి.

*

(తీర్మానాలు, సవరణ నిబంధనలు, కార్యవర్గసభ్యుల పేర్లు, ముందుసంచికలో ప్రకటించబడును.)

—సంపాదకుడు.

### వరిపంట నీరసత్వము.

| | విస్తీర్ణం | తూకం టన్నులు |
|---|---|---|
| 1935-39 (సగటున) | 72,863,000 | 25,744,000 |
| 1939-40 | 75,255,000 | 25,800,000 |
| 1940-41 | 72,216,000 | 21,850,000 |


అమృత

రక్తశుద్ధి ద్రావకము

ఇది రక్తహీనత, మలబద్ధకము, అజీర్ణము, కీళ్లనొప్పులు, సోమరితనము, మేహ వ్రణములు, సుఖసంకటములు, నిస్సత్తువ, కడుపులో మంట మొదలగువ్యాధులను నివారించి శరీరమునకు కాంతిని ముఖమునకు తేజస్సును యిచ్చును.

వెల 12 ఔ॥ రు. 3; 6 ఔ॥ రు. 1-10-0.

కేసరికుటీరం లిమిటెడ్

రాయపేట :: మద్రాసు

తెలుగుజిల్లాలకు హోల్‌సేలు ఏజెంట్లు

శీతారాం జనరల్ స్టోర్సు - బెజవాడ.



కాఫీ

ఎక్కువగా త్రాగండి.



ఒక కప్పు మంచి కాఫీ బుద్ధిని వికసింపజేసి, చురుకుదనమును కలిగించును.

నరసూస్ కమ్మదనము అంతటను ఆదరింపబడుచున్నది.




నరసూస్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీ, సేలం.

దక్షిణ ఇండియా అంతటను బ్రాంచీలు కలవు.

కామ్యమైనది కమ్మదనము.

TG.N.S

## సత్యాగ్రహ వార్తలు

(కొప్పోలు సుబ్బరామిరెడ్డిగారు (కొరుటూరు) కెంటాల కృష్ణమ్మశెట్టి (పల్లిపాడు) వసల పోలయ్య (తుంబూరు) గారలు 30 తేదిని మద్రాసులో సత్యాగ్రహము చేయగా సుబ్బరామిరెడ్డిగారికి 4 నెలలు 'బి' క్లాసు రు 200 జుల్మానా, పోలయ్య, కృష్ణమ్మలకు 4 నెలలు, 'సి' క్లాసు శిక్షవిధింపబడినది.

★

మహారాష్ట్రమునుండి సత్యాగ్రహము చేయుటకు మహాత్ముడు 16 మందికి అనుమతినిచ్చెను.

★

తిరుచినాపల్లి జైలునుండి విడుదలకాబడిన శ్రీ కడప సుబ్రహ్మణ్యంగారు 28 వ నెల్లూరికి విచ్చేసిరి. శ్రీ వెన్నెలకంటి రాఘవయ్యగారు సాటిసాయంత్రం తనఇంట తేనీటివిందు గావించి వారిని మిత్రులకు ఎరుకపరచిరి. ఆల్లే కేసరి పత్రికవారును 30 తేది తేనీటి విందొసగిరి.

★

### నెల్లూరువారి విడుదల.

ప్రథమ సత్యాగ్రహి యూవాది చొక్కా వెంకటసుబ్బయ్య 25 తేది విడుదలయి 26 తేది వచ్చిరి నెల్లూరు ప్లాటుఫారంవద్ద 500 యూవాది ముత్తయిదువులు స్వాగతమిచ్చారు. పెద్ద ఉత్సవం జరిగింది. వేనవేలు యూవాదులు, ఇతరులు ఉత్సవంలో పాల్గొన్నారు. 50 రిక్షాలు ఉత్సవానికి ముందు నడిచినవి. ఈఉత్సవం కలియుగ వైకుంఠంగా జరిగింది. ఈవెంకటసుబ్బయ్యకు రు 116 లు బహూకరించాలని రాఘవయ్యగారు చందాలు వసూలుచేస్తున్నారు. బహుశా వెంకటసుబ్బయ్య మళ్ళీ సత్యాగ్రహంచేస్తాడని ఊహించవచ్చు.

సోమవరపు వెంకురెడ్డి, పర్వతరెడ్డి చంద్రశేఖరరెడ్డి, ఇందూరు పెంచెలురెడ్డిగారలు 26 తేది విడుదలై 27 తేది నెల్లూరువచ్చారు.

ఒంటేరు వరదారెడ్డిగారు 28 తేది విడుదలై 29 తేది నెల్లూరువచ్చారు.

★

మరియున్ననిధి రు 250 ల వరకు వసూలయింది.

★

ఏజెంటుగారికొక సూచన:-

విడుదలైవచ్చిన సత్యాగ్రహులకు స్టేషనువద్ద ఉచితరీతి స్వాగతమిచ్చే ఏర్పాటు చేయవలెను. చొక్కా వెంకటసుబ్బయ్యకు రాఘవయ్య ఏలాంటి రిసప్షన్ ఏర్పాటుచేశాడో చూచారు గదా! అదిమీకు గుణపాఠం నేర్పుతుందనుకుంటాము. మరిన్ని వచ్చినవారి మంచిచెడ్డల వర్తమానములు పత్రికలకు ఇచ్చే ఏర్పాటు చెయ్యాలె.)

---

### ఇంగ్లండు—ఇండియా

హాలిఫాక్సుప్రభువు అమెరికా పత్రికాధిపతుల తోను:—

"అందరుప్రజలకు సమానమైన రాజకీయ ప్రతిపత్తి వుండవలెను. ప్రపంచంలోని జాతులందరూ నాకిలిస్, ఒకరిమీద నొకరు అధికారం చలాయించకూడదు."

ఒకరిద్దరులేచి "మరి ఇండియాకుకూడా అన్వయించునా!"

హాలిఫాక్సుప్రభువు.—

"ఈయుద్ధములో ఇండియా మాకుసహాయము చేసినట్లయితే, అట్లాగే డొమినియన్ ప్రతిపత్తి ఇవ్వాలంటిమిగానీ, గాంధిగారు కోరినట్లు ఒక కాలపరిమితి సాధ్యపడదు. ఎన్నటికిని పిలువబడదు.

★

### యుద్ధపుసప్లయి: దక్షిణఇండియా

ఒక జూలైమాసములోనే దక్షిణ హిందూ దేశపు యుద్ధపు సామానుల సప్లయి రు 75 లక్షల రూపాయలు విలువఅయినది. వారిలో సగముకు పైగా గుడ్డలుసరఫరాకు సంబంధించినది.

★

## పొదలకూరు న్యూసెన్సు కేసులు

ఒక కేసుకు రు 2 జుల్మానా 40 కేసులు విత్‌డ్రా చేసికొనుట.

---

పై కోమటి నారపశెట్టి వగైరా 41 మంది మీద పొదలకూరు పోలీసువారు మద్దులయ బట్ట పశువులను విచ్చలవిడిగా వదిలివేసి పోయినారని 18-5-41 తేదీన వీరిమీద కేసులు పెట్టినారు. ఒకరికిమాత్రం రు 2 లు జుల్మానావేసి 41 మంది మీద కేసులు ఉపసంహారం చేసుకున్నారు. నారపశెట్టి గారిమీదికేసులో సాక్ష్యముచెప్పిన సబ్ ఇనస్పెక్టరువారి వాఙ్మూలములోని కొన్ని అపూర్వవాక్యాలు.

"ఈబర్రె ఎవరికిగాని అపాయము చేసిందని నేను చెప్పలేను. పోలీసుస్టేషను, దాని చుట్టుప్రక్కలనుండే చెట్లను కొమ్ములతో పొడిచి నాశనం చేసింది. యూనియనుం నేనేమి రికార్డుచేసి ఉంచలేదు. అసలు అది యున్నచోటో బర్రెయో నేను చెప్పలేను. ముద్దాయి బర్రె ఫలానాదని అని గుర్తించి నేను చెప్పలేను. ఈబర్రె అట్లు చేసిందని నాకు ఎవరు చెప్పినారో జ్ఞాపకం లేదు. స్టేషన్‌లోకి అది వచ్చిందో లేదోకూడా నాకు తెలియదు. ఈలాటి కేసులు నేను 18-5-41 దరి మిల్లాన 30 మందిమీద పెట్టించాను. ఈబర్రె ఏచెట్లను పాడుచేసిందో అదికూడా నేను చెప్పలేను. పొదలకూరులో లోగా న్యూసెన్సు అక్కట్టుడు జరగ బడిందని నేను భ్రమరించలేదు.

ఈసాక్ష్యాన్ని బట్టి చట్టప్రకారం బహిరంగ స్థలాల్లో పశువులు న్యూసెన్సు చేయలేదని తెలుస్తుంది. ప్రయివేటు స్థలాల్లోకి వచ్చియుంటే బందెలదొడ్డికి తోలవచ్చుగదా. అనవసరంగా న్యూసెన్సు కేసులుపెట్టి ప్రజలను శ్రమపెట్టి విత్‌డ్రాచేసుకొన్నందుకు వీరిమీద ఎందుకు సివిల్‌లో చర్యలుచ్చుకొనకూడదు?

—ఒక విలేకరి.

## ప్రశ్నోత్తరయము


అ॥ పక్ష్యాతలయము వెలుగువడుముగొ అనగంటు
తోడకలుసునూర్యుడోయుకొక్క
భువితక్కె నట్టి ముకక్కొనునిజాము
మొనదలమమ బెలుపు డెలేగిబుధులు.

కే॥ [illegible]
[illegible]
[illegible]
కుమగితోదొమిరు యేదిబోయురిచెపుడా!

కే॥ వనవంబును శివనిర్మా
ల్యము సెంగిలి యోగ్యమైన వనిదొంచినమల్
ప్రమదంబునగొనుచుండుదు
దమహితా వివరింపు డెలిగి సూధిగవానిక.

—పురాణం పిచ్చయ్యశాస్త్రి.

## సెప్టెంబరు 3వ తేది




ఆంధ్ర దేశం
ఎ. 1. కేంద్రాల్లో
విడుదల

అద్దంకి - భానుమతి ఆటలు పాటలు మీహృదయాల్లో హత్తుక పోతవి.


### క్రొత్త సంవత్సరము వచ్చింది

అన్ని స్కూళ్లకు కావలసిన అన్ని రకముల పుస్తకములు మంచి స్టేషనరీ అందమైన నోటు పుస్తకములు నెల్లూరులో మన ...

వి. వెంకటసుబ్బయ్యనాయుడు అండ్ సన్సు వారి షాపుననే కొనుడు.

### డాక్టర్ సి. ఎ. కె. చార్య

పల్లు స్పెషలిష్టు



బృందావనం, నెల్లూరు.

ఆంధ్రదేశమునందు బాడివి పరీక్షించి, సాధ్యాసాధ్యముల నిర్ణయించుటయందు ఆగ్రగణ్యులు, దీర్ఘవ్యాధి చికిత్సయందు నిపుణులు.

కన్సల్టేషన్ ఫీజు రు. 1-0-0

టవున్లో ఇంటికి వచ్చుటకు 2-0-0

గురువారం సాయంత్రంనుంచి, ఆదివారం సాయంత్రం వరకు నెల్లూరులో వుందురు.




### నమ్మకమైన నగల దుకాణం

నమ్మకము, త్వరగా యిచ్చుట, క్రొత్తరకాలు.

★ ఏటికి ప్రసిద్ధికెక్కిన అంగడి ఏది?

గుండాల వెంకట సుబ్బారెడ్డి & సన్స్

చిన్నబజారు :: నెల్లూరు.




ఒకసారి "వెల్‌కమ్"బీడీ త్రాగిచూచిన దాని సువాసన, శ్రేష్ఠత మీకు తెలియగలదు.—

150 సంవత్సరాలుగా ప్రఖ్యాతి చెందిన

### మదనమంజరి మాత్రలు

ధాతుక్షీణత వలసిద్ధకము, స్వప్న స్ఖలనము కీటికి ఉత్కృష్టమైన గుణమును ఇచ్చును. ఇది రక్తమును, వీర్యమును, అధికపరచి దేహమునకు క్రొత్త ఉత్సాహంకలిగించును. వెల డబ్బీ రు 1 మదనమంజరి ఫార్మసీ, చైనాబజారు, మదరాసు

నెల్లూరు: ఆర్యక ఫార్మసీ, ట్రంకురోడ్డు.
కావలి : ఓరియంటల్ స్టోర్సు.




మ్యూజిక్ :
బి. ఎస్. ఆర్.

తారాగణం :

రాజ్యం ★ బాలసరస్వతి ★ ప్రకాశరావు ★
రఘురామయ్య ★ పూర్ణిమ ★ బాలామణి ★
రాఘవన్ ★ శేషగిరి ★ వరలక్ష్మి.

Produced at :
CENTRAL STUDIOS.

*For Bookings apply to:*

SARASWATHI TALKIES LTD.,

Head Office: BEZWADA. | Branch: Gandhinagar, Bangalore City.

Printer, Publisher and Editor: N. V. RAMANAIDU, Zamin Ryot Power Press, 168 Danduvari St, Nellore.